ఓం

ద్వితీయ

అధ్యాయం

సాంఖ్య

యోగమ్

ప్రశ్న # 1

సాంఖ్యం అనగా ఏమి?

జవాబు:

సంఖ్య తో చెప్పిన తత్త్వ శాస్త్రం సాంఖ్యం. చక్కగా స్పష్టంగా సమగ్రంగా చెప్పిన జ్ఞానం, శుద్ధాత్మ తత్త్వ విజ్ఞానమే సాంఖ్యం

ప్రశ్న # 2

కార్పణ్య దోషం అంటే ఏమిటి?

జవాబు:

ఆత్మ జ్ఞాన శూన్యత అనే అవిద్య ఇక్కడ చెప్పబడిన కృపణత్వం.

ప్రశ్న # 3

జ్ఞాన మార్గం వైపు వెళ్ళడానికి కావలసిన ప్రదాన ధర్మం ఏది ?

జవాబు:

జ్ఞాన మార్గానికి ప్రదానం శరణాగత ధర్మం

ప్రశ్న # 4

మధుసూదనత్వము అంటే ఏమిటి?

జవాబు:

1)అహంకారము ,శబ్దాదివిషయములు,దృశ్యభోగములు, మధువు లాంటివి .వాటిని త్యజించాలి, అలా త్యజించడమే మధుసూదనత్వము అంటూరు.

2) మధువు అంటే తేనె

3) మధు అనే రాక్షసుడిని చంపిన వాడు కనుక మధుసూధనుడు (శ్రీ కృష్ణుడు).

ప్రశ్న # 5

కర్మదోషము ఉన్నంత వరకు జీవునకు నాలుగు అవస్థలు ఉంటాయి అవి ఏవి?

జవాబు:

బాల్యం ,కౌమార్యం , వార్ధక్యం , దేహాంతరప్రాప్తులు.

ప్రశ్న # 6

మోక్షానికి  అర్హులు   ఎవరు?

జవాబు:

సుఖాన్ని దుఃఖాన్ని సమంగా చూడగల్గినవాడే అమృతత్త్వం అంటే మోక్షం పొందడానికి అర్హుడు

ప్రశ్న # 7

భగవాన్ అంటే ఏవరు ?

జవాబు:

ఈ క్రింది 6 లక్షణాలు కలిగినవాడు భగవంతుడు

1. ఐశ్వర్యం (ఉత్పత్తి/ ప్రళయం)

2. ధర్మం (విశ్వ నియమ పాలన, భూతముల యొక్క రాక పోక)

3.యశస్సు

4.శ్రీ (శోభ/కాంతి)

5.జ్ఞానం (విద్య/అవిద్య)

6.వైరాగ్యం

ప్రశ్న # 8

ఆత్మ యొక్క స్వరూపం ఎలాంటిది?

జవాబు:

శాశ్వతమైనది , స్థిరమైనది, పుట్టుక చావులు లేనిది,

శరీరము నశించినను నశించనిది

ప్రశ్న # 9

ఆకతాయులు అంటే ఎవరు ?

జవాబు:

ఇతరులకు విషాన్ని ఇచ్చేవారు, ఇతరుల నాశనాన్ని కోరుకునేవారు (అగ్ని ద్వారా), ఇతరుల స్థలములను ఆక్రమించేవారు, ఇతరుల స్త్రీలను చెర పట్టేవారు ఆకతాయులు.

ప్రశ్న # 10

పురాణ సాంప్రదయంలో వక్తలు, శ్రోతలు ఎవరు ?

జవాబు:

వక్త:  సూత పౌరాణికుడు

శ్రోతలు: శౌనకాది మహామునులు

ప్రశ్న # 11

శ్రీ కృష్ణుడు  సామాన్యులకి కూడ అర్థమయ్యేటట్లు  ఉపమానం చెప్పాడు. అది ఏమిటి?

జవాబు:

మురికి బట్టలు చాకలికి  వేసినప్పుడు కానీ ,శిశిరంలో  ఆకులు

రాలినప్పుడు కానీ  బాధ పడము. ఎందుకంటే  అవి తిరిగి వస్తాయని  ధైర్యము .మరణము  అంతే   జీవుఁడు   జీర్ణ దేహమును  విడిచి  నూతన దేహమును చేరును కనుక మరణము  దుఃఖించవలసిన  విషయము కాదు .

ప్రశ్న # 12

శ్రీ కృష్ణ భగవానుడు  రెండు  చోట్ల  మాత్రమే  దేవతలిని పూజించ వద్దని కనిపిస్తుంది . అవి ఎక్కడ ?

జవాబు:

గోవర్ధన గిరిని పూజించమని
చెప్పినప్పుడు. ఇది కేవలం ఇంద్రుని దర్పం అణచడానికి. అలాగే ఋషి పత్నుల యజ్ఞమునకై ఉంచిన పధార్ధములను అడగమని ఆకలి తో ఉన్న తన స్నేహితులని పంపినప్పుడు. ఈ సంఘటన జరిగినప్పుడు ఋషులు మొదట తిరస్కరించినా తమ పత్నులని చూచి బుద్ధి తెచ్చుకోడం చెప్పారు ("కట కటా మోసపోయితిమి కాంతల పాతియు బుద్ధి లేదు") .

ఇక్కడ యజ్ఞములను కర్మ లంపటత్వం తో కాకుండా యజ్ఞేశ్వవరుడైన పరమాత్మ కి అర్పణ బుద్ధి తో చెయ్యాలని చెప్పడమే పరమాత్మ ఉద్దేశం.